జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

బుధవారం 3-9-2025 పేజీలు : 14




## 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ మహిళల ప్రత్యేక శ్రద్ధ

మిగతా 11లో...

# పల్లెల్లో వేడెక్కుతున్న రాజకీయం

ప్రచారంలో
మునుగుతున్న
ఆశావాహులు
ఎంపీటీసీ, జడ్పీటీసీ
ఎన్నికలే ముందు..




**జగిత్యాల, సెప్టెంబరు 2:** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. దీంతో ఎన్నికలు త్వరలోనే జరుగుతాయని తేలిపోయింది. అధికారులు ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తాజాగా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. అయితే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఎన్నికలే ముందు నిర్వహిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల కోర్టు తీర్పు నేపథ్యంలో సెప్టెంబరు 30లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాయడంతో ఈసీ సైతం ఆ దిశగా దృష్టి సారించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2019లో జరగగా గత యేడాది ఫిబ్రవరి 2వ తేదీన పాలక వర్గాల గడువు ముగిసింది. ఇక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల అదే ఏడాది మే నెలలో నిర్వహిస్తే 2024 జూన్ మాసంతో పాలకవర్గాల గడువు తీరింది. అప్పటి నుంచి గ్రామ పంచాయతీల్లో, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కానీ ప్రత్యేకాధికారులు కొన్ని ప్రాంతాల్లో పట్టించుకోకపోవడంతో పాలన కుంటు పడుతోంది. నిధులు సైతం అంతంత మాత్రంగానే వస్తుండడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - నిమజ్జన ప్రాంతాల పరిశీలన



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి):** గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

మిగతా 4లో...



## మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

- కిచెన్ షెడ్ నిర్మించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

మిగతా 8లో...

## దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**-108,104 పథకాలతో లక్షలాది మందికి ప్రాణదానం.**

**- రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు ఇల్లు మంజూరు.**

**- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.**



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 2,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు.జోహార్ వై ఎస్ ఆర్..వై ఎస్ ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఫీజు రీయిం బార్స్మెంట్ ప్రవేశపెట్టి నిరుపేదలకు ఉన్నత, సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చారు.ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల్లో లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించి, నిరుపేదల గుండెల్లో నిలిచిపోయారు. సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించారు.108, 104 పథకాలతో లక్షలాది మందికి ప్రాణదానం చేశారు.జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంలో వై ఎస్ ఆర్ కృషి ఎనలేనిది.వై ఎస్ ఆర్ పంచ్ కట్టు లోనే రైతు మూర్తీభవించాడు.సకాలంలో పంట రుణాలు చెల్లించిన వారికి 5000 ప్రోత్సాహం అందించారు.కల్లం కాడ మద్దతు ధర అందించారు.రైతులకు భారం లేకుండా వై ఎస్ సేవలు చరిత్రలో నిలిచిపోయాయి.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఉచిత విద్యా, ఉచిత వైద్యం అమలు చేసిన ఘనత వై ఎస్ ఆర్ ది.రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగించారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత రేషన్ కార్డులు జారీ నిలిపివేస్తే, కాంగ్రెస్ పాలనలో నిరంతరం రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు.అర్హతకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపునకు వై ఎస్ ఆర్ దూరదృష్టికి నిదర్శనం.హైదరాబాద్ కు మణికంఠంగా ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్ కు రూపకల్పన చేశారు.హైదరాబాద్ లో ఐ ఐ టీ ఏర్పాటు చేశారు. సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధికి మూలం రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానం చేవెళ్ల ప్రాణహిత ఏల్లంపల్లి ప్రాజెక్ట్, వరద కాలువ, మిడ్ మానేరు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జగిత్యాల లో పల్లె బాట చేపట్టి, 25 కోట్లు కేటాయించారు.జగిత్యాల అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి సహకారం అందించారు.ఇల్లు లేని నిరుపేదలకు నూకపల్లి లో భూ సేకరణ చేపట్టి, 4000 ఇళ్లు మంజూరు చేసిన ఘనత వై ఎస్ ఆర్ ది.ఉద్యోగాల భర్తీ తో పాటు నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించారు.జగిత్యాల దాహార్తి తీర్చేందుకు 25 కోట్లు మంజూరు చేశారు.కేవలం 200 లకే నల్లా కనెక్షన్ అందించారు. రాజశేఖర్ రెడ్డి మృతి భారత దేశానికి తీరని లోటు.తనకు వ్యక్తిగతంగా పూడ్చలేని లోటు అని అన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల,సెప్టెంబర్ 2, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు సట్ట సతీష్ ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారి 54వ జన్మదిన సందర్భంగా స్థానిక ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు అన్న ప్రసాద కార్యక్రమం చేశారు.అనంతరం చిన్నారులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నాయకులు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేనకులు సట్ట సతీష్, శేఖర్ ( చింటూ), కాచం గణేష్, మానాల నటరాజ్ , గుడిసె లవ్ కుమార్, గుగ్గిల శివకుమార్, వురేడి శ్రీకాంత్, అనంతుల సతీష్, బెజ్జారపు శివకుమార్, కటకం సురేష్, కస ప్రణయ్, బింగి నవీన్, గుండేటి సాయి కృష్ణ,జోగ కళ్యాణ్ ,గంగారెడ్డి, ముత్యమ్ హరీష్ తదితరులు జనసేనకులు పాల్గొన్నారు.

## డాక్టర్ రేగొండ రాజేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై అవగాహన

**- కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు చేతులమీదుగా కరపత్ర ఆవిష్కరణ**

**కోరుట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల విజయ హాస్పిటల్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రేగొండ ప్రియాంక ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు డెంగ్యూ వ్యాధి గురించి అనవసరమైన అపోహాలు భయాలు పెట్టుకోకుండా సరైన సమయానికి సరైన ట్రీట్మెంట్ తీసుకోవడమే ముఖ్యం డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వస్తుంది నోసలు పై ఎక్కువ నొప్పితో తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు ఉంటాయి అలాగే దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలి వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు అసలే వర్షాకాలం అందులో సీజనల్ వ్యాధులు డెంగ్యూ వ్యాధికి గురికాడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రేగొండ ప్రియాంక, రేగొండ శిరీష్,డాక్టర్ అనుపరావ్,కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు కొంతం రాజం మాజీ కౌన్సిలర్లు ఆడేపు మధు, నాగభూషణం, బద్ది మురళి,ఏ ఆర్ అక్బర్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ప్లాంట్ ఫర్ మదర్ ప్రోగ్రాం



**కొడిమ్యాల,సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):** మండలం నమిలికొండ,కొడిమ్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ప్లాంట్ ఫర్ మదర్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వరూప విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అమ్మ పేరు మీద ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని,ఇంటిలో పెంచాల్సిన మొక్కలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ,ఏఈఓ,పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత



**కొనరావుపేట:సెప్టెంబర్.2(ప్రజాజ్యోతి):**మండలంలోని గోవిందరావుపేట తండాకు చెందిన భుక్య శ్రీకాంత్ కు చెందిన ఒప్పో మొబైల్ గత రెండు నెలల క్రితం పోవడంతో బాధితుడు కొనరావుపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడంతో సి ఈ ఐ ర్ పోర్టల్ ద్వారా వెతికి పిర్యాదు చేసిన భుక్య రాజు కు ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి అందజేశారు మండల పరిధిలో ఎవరిదైనా మొబైల్ పోయినట్లయితే పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు.

## కల్లూరు బ్రిడ్జిని పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:**గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల మండలంలోని కల్లూరు రాయికల్ గ్రామాలను కలిపే కల్లూరు వాగుపై ఉన్న బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయి జల దిగ్బంధం అయ్యింది. సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం కల్లూర్ బ్రిడ్జిని పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బ్రిడ్జి దగ్గర పూర్తిగా గుర్రపు డెక్క నిండి పోయి వాగు నీరు బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తుందని తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణారావు వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, జనార్ధన్, రసూల్, లక్ష్మణ్,తదితరులు వున్నారు.

## క్రికెట్ లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థి

**తక్షిల్ ను అభినందించిన ప్రిన్సిపాల్**



**కొడిమ్యాల,సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎర్రోజు తక్షిల్ హైదరాబాద్ లోని మైనాబాద్"వన్ ఛాంపియన్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో సత్తా చాటాడు.టూ డేస్ లీగ్ మ్యాచులో 125 బంతుల్లో 156 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.ఈ సందర్భంగా క్రికెట్ లో సత్తా చాటిన తక్షిల్ ను ప్రిన్సిపాల్ వేణు,ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ భాన్కర్,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.

## ఓటరు తుది జాబితా విడుదల



**కొడిమ్యాల,సెప్టెంబర్ 02,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలంలోని 24 గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాను మంగళవారం ఎంపీడీఓ స్వరూప విడుదల చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించారు. మండలంలోని 216 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం ఓటర్లు 38,422 మంది ఉండగా అందులో పురుషులు 18,568, స్త్రీలు 19,854 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేష్,సీనియర్ అసిస్టెంట్ సురేష్,సిబ్బంది మధు,పర్శరాములు పాల్గొన్నారు.

## 36 రకాల ప్రసాదాలతో ఘననాథుడికి పూజ

కొనరావుపేట: సెప్టెంబర్.2(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో కొలువుదీరిన వినాయకుడికి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు 36 రకాల నైవేద్యాలు సమర్పించారు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మరియు మహిళలు భక్తులు పాల్గొన్నారు.





## మహిళల ఆర్థిక ఎదగడమే లక్ష్యం

### మున్సిపల్ కమిషనర్ అయాజ్

జమ్మికుంట,సెప్టెంబర్02( ప్రజాజ్యోతి ): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల ను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశం తో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజుల, ఆర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి): ఎమ్మెల్సీ కవిత వల్ల పార్టీకి నష్టం జరుగుతున్నదని, ఈ నేపథ్యంలో కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. బి ఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు నాయకులు, కార్యకర్తలు ఉన్న పార్టీ అని పేర్కొన్నారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులైన సహించమని కెసిఆర్ గతంలోనే చెప్పారన్నారు. కన్న కూతురు కంటే కూడా కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షదాయకమని చెప్పారు. పార్టీ కంటే ఎవరు పెద్దవారు కాదు అనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైందన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్నారని, కెసిఆర్ గొప్ప నాయకుడని కొనియాడారు.

## నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

చొప్పదండి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశమైన ఎస్సారెస్పీ కెనాల్ ను అధికారులు మంగళవారం పరిశీలించారు. విగ్రహాల నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, వైద్య, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు పై ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

ఇల్లందకుంట,సెప్టెంబర్02 ( ప్రజాజ్యోతి ):: ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తులసీదాసు ఆధ్వర్యంలో మండలంలోని 18గ్రామాల ఆశా కార్యకర్తలకు సీజనల్ వ్యాధులు పై అవగాహన సదస్సు కల్పించారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో ఇంటికి ఇంటికి జ్వరం సర్వే చేస్తూ డ్రై డే ఫ్రైడే చేయాలని అన్నారు. దోమల ఉత్పత్తి నివారించేందుకు నీరు నిల్వ ఉండకుండా పాడైన డబ్బాలు, కొబ్బరి బొండాలు, సీసాలు పడవేయాలని సూచించారు..డెంగీ, మలేరియా ఫీవర్ టెస్టులు పూర్తి స్థాయి ఉచితంగా ఉంటాయన్నారు..ఈ కార్యక్రమం లో డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, ఎమ్మెల్యే హెచ్ పి రోజా,సీహెచ్ ఓ శ్యామల, బాలేశోరి ఏఎన్ఎం లు ఆశా లు పాల్గొన్నారు.



## శక్తి గణపతి ఆలయంలో గణపతి కి రెండు లక్షల ఉండ్రాళ్ళతో నైవేద్యం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 2,ప్రజాజ్యోతి : జగిత్యాల పట్టణంలోని స్థానిక దరూరు క్యాంపులో కొలువై ఉన్నటువంటి శ్రీ శక్తి గణపతి ఆలయంలో మంగళవారం రోజున గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం షోడశ పండ్లతో అభిషేకం చేసి, గణపయ్యకు రెండు లక్షల ఉండ్రాళ్లతో నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ గణపయ్యకు ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించడం గణేశ పూజలో ఒక ముఖ్యమైనభాగం, ముఖ్యంగా వినాయకచవితి సమయంలో. ఉండ్రాళ్ళ



గణపతికి ఇష్టమైన ప్రసాదాలలో ఒకటిగా భావిస్తారు. గణపతి పూజలో ఉండ్రాళ్లు, కుడుములు, బెల్లం అటుకులు, పాల ఉండ్రాళ్లు వంటి నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ నైవేద్యం సమర్పించడం ద్వారా జ్ఞాన, శుభాలు కలుగుతాయని నమ్ముతారు అని అన్నారు.పూజా కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ స్ఫూర్తిని తీసుకుందాం

### వికలాంగుల సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గం




కోరుట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి: కోరుట్ల పట్టణంలోని జి.ఎస్. గార్డెన్ లో వృద్ధుల, వితంతుల, వికలాంగుల, బీడీ కార్మికుల, చేయూత పింఛన్, దారుల "సన్నహాక సదస్సు" ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. సదస్సుకు కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్టుపల్లి, కోరుట్ల, మండలంలోని ఆయా గ్రామాల వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు చేయూత పింఛన్దారులు అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్, వికలాంగుల సంఘం పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఫిరోజ్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు వోద్నాల శ్రీనివాసరావు, సదుల మనోజ్ కార్యదర్శి ఓం ప్రకాష్, సహాయ కార్యదర్శి గట్ల సాయిప్రసాద్, ఇంతియాజ్, గోడికె రాజన్న ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

**-జెడ్పిటిసి ఆశావాహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్**

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని జెడ్పిటిసి ఆశావాహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు మంగళవారంసుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల కాట్నపల్లి కనుకుల తొగర్రాయి రాముని పల్లి పూసాల గ్రామాల్లో గణపతి నవరాత్రుల భాగంగా గణనాథుని దర్శించుకొని పత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులను ఎంతో నిష్టతో పూజలు నిర్వహిస్తూ సంబురంగా గణనాథుని కొలుచుకుంటారు గణనాథుని ఆశీర్వాదంతో పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు గడ్డం మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ బాల రామారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్ మైలారపు నారాయణ సంపత్ పకీర్ యాదవ్ మొలుగురి అంజయ్య కాదాసి చంద్రమౌళి కొయ్యడ అరుణ్ కాల్వల నారాయణ ఏరుకొండ రమేష్ తిరుపతి బండి మల్లికార్జున్ గుర్రపు శీను రాజు తోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## అధైర్యపడకండి అండగా మేమున్నాం

**-సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** మూడు రోజుల వ్యవధిలోనే తండ్రి ఎస్.కె. గూడుమియా, కుమారుడు కలీం అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ విషయం తెలుసుకున్న సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మృతుల కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదారుస్తూ "అధైర్యపడకండి%రా% అండగా మేమున్నాం" అని భరోసా ఇచ్చారు. అదనంగా సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎలగందుల నర్సింలు కూడా పాల్గొన్నారు.



## జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ శ్రీ పొన్నం అశోక్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.తరువాత వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించి, పొన్నం అశోక్ గౌడ్ గారు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్, వైస్ చైర్మన్ కొండాపురం వెంకట్ రెడ్డి, స్టేట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్, సీనియర్ న్యాయవాది దర్మేందర్ గారు, జిల్లా నాయకులు గోవర్ధన్, కడగండ్ల తిరుపతి, భగవాన్, వివేక్, అనిల్, రాజేష్, అన్సార్ అలీ, మహేష్, రమేష్, వేణు కుమార్, శేఖర్ జెట్టి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## కోనరావుపేటలో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**కోనరావుపేట: సెప్టెంబర్.2(ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పాదయాత్రలో చేసిన ప్రతి ఒక్క హామీ అమలు చేయాలన్న దృఢ సంకల్పంతో మొదటి సంతకం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత వైయస్సార్ అని కొనియాడారు అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఫీజు రియంబర్స్మెంట్ జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను రూపొందించి ప్రజల మనసులో చిరస్థాయిలో నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న గౌడ్ మందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి ఆజీం పాషా జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్ యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి గ్రామ అధ్యక్షులు పెంతాల శ్రీనివాస్ అధికం శ్రీనివాస్ వెంకటేశం సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాకాల వినయ్ ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు వెంకటేష్ సీనియర్ నాయకులు అబ్దుల్ రషీద్ రాస రవీందర్ శ్రీధర్ ప్రభాకర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**-నిమజ్జన ప్రాంతాల పరిశీలన**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి):** గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో, నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను, చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు రాధాకృష్ణారెడ్డి, రమేష్ విద్యాసాగర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పవర్ యూత్ గణపతి మండపంలో కుంకుమ పూజ



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పవర్ యూత్ వినాయక మండపంలో మంగళవారం ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు.తరువాత జరిగిన అన్నప్రసాద వితరణలో 1500 పైచిలుకు భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.భక్తుల విస్తృత పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన పవర్ యూత్ సభ్యులు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. పవర్ యూత్ గణపతి మండపంలో కుంకుమ పూజ

## నూకపెల్లి సరస్వతీ దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్02, ప్రజాజ్యోతిః** జగిత్యాల జిల్లా నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కోలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో మంగళవారం రోజున మూల నక్షత్రం సందర్భంలో ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి తదుపరి అమ్మవారి హెూమం నిర్వహించారు అమ్మవారి హెూమంఅనంతరంవిచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.



## టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 2,ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన న్యాయస్థానం లో టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడులను జగిత్యాల జిల్లా లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి సేవలు నేటి న్యాయ వాదులకు అవసరం అని టీపీసీసీ లీగల్ సెల్ ద్వారా పారదర్శకత ఉంటుందని సీనియర్ న్యాయవాదులు గుంటి జగదీశ్వర్, బండ భాస్కరెడ్డి, ఎస్పీ సుబ్రహ్మణ్యం,మొహమ్మద్ సలీం అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ న్యాయవాదులు రవీందర్ నర్సయ్య మహేష్, దిలీప్, మహేష్ ప్రతీప్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టి వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మెట్ పల్లి ప్రతినిది, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి :**
మెట్ పల్లి పట్టణంలోని గణపతి నిమజ్జన సందర్భంగా వట్టి వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణపతి నిమజ్జనం చేసే దగ్గర వాగులో పూడిక తీయించాలని అక్కడక్కడ మూడు పాయింట్లు పెట్టాలని, రెండు క్రేన్లు ఏర్పాటు చేసి లైటింగ్ అధికంగా పెట్టాలని సిబ్బందిని షిప్ట్ వైస్ డ్యూటీ వెయ్యాలని క్రేన్ ఆపరేటర్స్ ను ట్రాక్టర్ డ్రైవర్లను అదనంగా ఉంచాలని వాగు చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని గణపతి శోభాయాత్రను శాంతియుతంగా జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఆర్ డి ఓ ఎన్. శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీమతి నీతా, మున్సిపల్ కమిషనర్ టి మోహన్, డిఎస్పి రాములు, సీఐ అనిల్,ఎస్సై కిరణ్ కుమార్, డి ఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సోమిడి శివ, ముజీబ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జువ్వాడి భవన్ లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**రాజశేఖర్ రెడ్డి తో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేది**

**రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల సెప్టెంబర్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేశారు వారు నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే వారన్నారు అలాంటి మహా నేతని కోల్పోవడం తెలుగు ప్రజలకు బాధాకరమైన విషయం అన్నారు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు వారి పనితనంలో యావత్ భారతదేశం చూపు తన వైపు చూసేలా చేశారన్నారు జనం కష్టాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజలు రైతుల కష్టాలను చూసి చలించి పోయారన్నారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీ భద్రతతో కృషి చేసిన వ్యక్తి వైయస్సార్ అన్నారు పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారన్నారు ఉన్నత పదవులు కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు ఫీజు రీయంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు నిరుపేద ముస్లిం యువతకు విద్య ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం పండు టాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు తినే అన్నం మెతుకుల్లో ఆయన కట్టించిన ఇందిరమ్మ మహిళలను తమకు పునర్జన్మ ప్రసాదించిన వైయస్ రాజశేఖర్



రెడ్డిని తలుచుకొని నేటికీ కన్నీరు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అన్నారు దేశానికి వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జయ యజ్ఞం ఆరంభించారు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అండగా నిలిచారు రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారు పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రూపాయలకే కిలో బియ్యం రైతులకు ఉచిత విద్యుత్ 18 అంబులెన్స్ సర్వీస్ త్రిబుల్ ఐటీ ల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలు ఇలా తన ప్రజా రంజక పాలనలో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కోరుట్ల పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య,ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, నాయకులు లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్రసాద్, యామరాజయ్య ,నాయిని సురేష్, పాడెపు రమణ, మాధవరెడ్డి, ముఖీమ్, షకీల్, జాకీర్, బుర్ర మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి భజనోత్సవం, యువతలో సనాతన స్ఫూర్తి నింపిన విశిష్ట కార్యక్రమం

**గొల్లపల్లి, సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతిః**
ఆర్యవైశ్య భవనంలో సనాతన సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ, సమాజానికి మార్గదర్శకంగా నిలిచే విశిష్టమైన భజన కార్యక్రమాన్ని అనంతుల భూమయ్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రి పూజల సందర్భంలో శ్రీవినాయక స్వామి సన్నిధిలో, సాంప్రదాయ భక్తి సంగీతంతో గానం చేసిన ఈ భజన కార్యక్రమం సమస్త గోల్లపల్లి ఆర్యవైశ్య సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించింది.సమీప ప్రాంతాలనుండి దాదాపు 150 కుటుంబాలు తమ కుటుంబ సభ్యులతో సహా హాజరై, తమ పిల్లలకు, యువతకు సనాతన ధర్మ స్ఫూర్తిని నింపే విధంగా ఆ భజన కార్యక్రమాన్ని ఆస్వాదించారు. తల్లి దండ్రులు పిల్లల చేతుల్లో తాళాలు, చిన్న వాద్యాలు పెట్టి, "గణపతి బప్పా మోరియా" అంటూ గానం చేయించిన తీరు గుండెలను హత్తుకుంది. ప్రతి గానం వినాయకుని స్తోత్రాలతో, గీతాలతో గంభీరంగా నడిచి, భక్తిశ్రద్ధలతో నిండిన వాతావరణాన్ని సృష్టించింది.సనాతన ధర్మంలో భజనకు ఉన్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రత్యేకంగా వివరించారు. భగవద్గీతలో "యజ్ఞానాం జపయజ్ఞోస్మి" అని భగవంతుడు చెప్పినట్లుగా, భజన గానం అత్యున్నత యజ్ఞమని, మనసును శుద్ధి చేసి సమాజంలో నీతి, నిజాయితీ, ధర్మ మార్గాలను నింపగలదని ప్రబోధించారు. శ్రవణం, కీర్తనం, స్మరణం వంటి భక్తి మార్గాలు సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని అందిస్తాయని వేదాలు తెలుపుతున్నాయి. ఆ సత్యాన్ని ఈ భజనోత్సవం ప్రత్యక్షంగా చూపించింది.సందర్భంగా అనంతుల భూమయ్య మాట్లాడుతూ, "మన యువతలో సనాతన ధర్మ స్ఫూర్తిని నింపడం కాలపరిమితి అవసరం. వినాయక చవితి కేవలం ఒక పండుగ కాదు, అది కుటుంబ సమాగమం, ఆధ్యాత్మికత, నీతి విలువల యాగం. మన పిల్లలు దేవుని పేరు జపిస్తూ, భజనలు చేస్తూ పెరిగితేనే వారు సమాజానికి నిజమైన



దారిదీపాలు అవుతారు" అని స్పష్టం చేశారు.భజనల మధ్యలో చిన్న చిన్న పిల్లలకు వినాయకుని లీలలు, ఆయన వ్రతాచరణల కథలు చెప్పి వారికి సనాతన సాంప్రదాయాలపై అవగాహన కల్పించారు. "శ్రీవినాయకుడు విద్యా, విజయ, విజ్ఞానాలకు అధిపతి. ఆయనను స్మరించేవారికి అవరోధాలు తొలగిపోతాయి" అనే ఆధ్యాత్మిక సందేశాన్ని అందజేశారు.సమాజంలోని దాదాపు 150 కుటుంబాలు కలసి ఒకే వేదికపై భక్తి గీతాలు ఆలపించడం అనేది సమైక్యతకు ప్రతీకగా నిలిచింది. వేదం చెప్పినట్లుగా "సంగచ్ఛధ్వం సంవదధ్వం" %-% అందరూ కలసి పాడిన భజనలు, భక్తి గీతాలు సామాజిక బంధాలను బలపరిచాయి.భజనల అనంతరం మహాప్రసాదాన్ని పంచి, సత్సంగ వాతావరణాన్ని కల్పించారు. అనంతరం సమాజం మొత్తానికి సహ భక్తి భోజనంను విశిష్టంగా నిర్వహించారు. అన్నదానాన్ని అత్యున్నత యజ్ఞంగా భావించే సనాతన సంప్రదాయాన్ని నిలబెట్టి, వయోవృద్ధులు నుండి చిన్నారుల వరకు అందరూ కలసి ఒకే వేదికపై భోజనం చేయడం ఆధ్యాత్మిక సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ మహోత్సవం సమాజంలో సనాతన విలువలను పునరుద్ధరించడంతో పాటు, యువతను ధార్మికత, సత్యనిష్ఠ మార్గంలో నడిపే వెలుగురేఖగా నిలిచింది.

# జాతీయ రహదారి భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గ్రామాలు సర్వే నెంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ రేటు, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో నిమర్జనం వేడుకలు జరుపుకోవాలని



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి ):**

శాంతియుత వాతావరణంలో విఘ్నేశ్వరుడి నిమర్జనం వేడుకలు నిర్వహించుకోవాలని తాసిల్దార్ బషీరోద్దీన్ , సీఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని చెరువు కట్ట ప్రాంతాన్ని ఎస్ ఐ లు శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి విద్యుత్ శాఖ ఏఈ కిషోర్ ల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, మున్సిపల్ పరిధి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విఘ్నేశ్వరుడి మంటపాలా నిర్వాహకులు శాంతియుతంగా తమ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి ఎలాంటి గొడవలకు తావు లేకుండా మధ్యాని కి దూరంగా ఉండి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలను గమనిస్తూ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధతిన చక్కటి వాతావరణం లో భజనలతో ర్యాలీలు నిర్వహించాలని ఎలాంటి డీజే లకు అనుమతులు లేవని అలాగే గొడవలకు ఎవరు తావు ఇవ్వవద్దని నిర్దేశించిన సమయంలో విగ్రహాలను మండపాల నుంచి తరలించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమీప చెరువుకు తరలి వెళ్లి త్వరితగతిన నిమజ్జనం చేపట్టాలని సూచించారు. చెరువు కట్ట వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ క్రాంతి తోపాటు వైద్యము మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంటాయని అలాగే చెరువు సమీపాన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్ ను ఏర్పాటు చేశామని కట్టపై భారీ కేట్లు ఏర్పాటు చేస్తున్నామని చెరువులో సైతం గజ ఈత గాళ్ళు అందుబాటులో ఉంటారని చిన్నపిల్లలు వృద్ధులు నిమజ్జనం చేసే సమయంలో విగ్రహాలతో ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పడాలని సూచించారు. భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని అలాగే మున్సిపల్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని ప్రశాంతంగా వేడుకలు ముగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ రాజు, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది విద్యుత్ శాఖ తో పాటు శ్రావణ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఆధ్వర్యంలో విద్యార్థులు క్విజ్ పోటీలు

**ప్రథమ స్థానంలో కాకతీయ పాఠశాల విద్యార్థులు**

**ద్వితీయ స్థానంలో ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు**



**జమ్మికుంట, సెప్టెంబర్02( ప్రజాజ్యోతి):**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని జమ్మికుంట ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి రాజేందర్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఎల్ఐసి ని స్థాపించి 69 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ హుజురాబాద్ శ్రీధర్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ లేఖాగణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాకతీయ పాఠశాల విద్యార్థులు ఆఫ్రర్ ఖైనత్, అనిరుధ్ ప్రథమ స్థానాన్ని పొందగా, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శర్వాన్ సాయి, అనాసులు ద్వితీయ స్థానాన్ని, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) గణేష్, రాజు లు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం ఏర్పడి మరింత ప్రతిభావంతులుగా తయారు కావడానికి అవకాశం ఏర్పడుతుందని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఐసి జమ్మికుంట శాఖ డివో రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.. ఎల్ఐసి అధికారులను ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# మానేరు రివర్ ఫ్రంట్ భూసేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**



మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తుల నుండి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశిం చారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, భూ సేకరణ విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్ రెవిన్యూ, అధికారులతో చర్చించారు. సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఇరిగేషన్ అధికారులు సమన్వయంతోతో సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో గణనాథునికి 151 నైవేద్యాలు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం గణనాథునికి 151 రకాలు నైవే ద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండుగను పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నామని, ప్రతి ఏటా పాఠశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్య పూజ నిర్వహిస్తూ వినాయకుని విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తున్నా మన్నారు. పూజారి గూడ రమేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రోటోకాల్ పాటించాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రోటోకాల్ తప్పకుండా పాటించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు.మంగళవారం మీడియాతో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నందున కొంతమంది కార్యకర్తలు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలపాలనే ఉద్దేశంతో కరీంనగర్లో వినాయక మండపాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ విషయంలో అవగాహన లేక కాంగ్రెస్ ముఖ్య నేతల ఫోటోలు అందులో పెట్టలేకపోయారని పేర్కొన్నారు. ఇక ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తప్పకుండా ప్రోటోకాల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాజేందర్ రావు సూచించారు. ఫ్లెక్సీలో ముఖ్య నేతల ఫోటోలు అవగాహన లేకపోవడం వల్ల కార్యకర్తలు పెట్టలేకపోయారనీ, ఇకముందు అలా జరగకుండా నాయకులు కార్యకర్తలు జాగ్రత్తలు పాటించాలని రాజేందర్ రావు సూచించారు. కార్యకర్తలు ఇలా చేయడం శోచనీయమని ఇది సరైన విధానం కాదనీ, ఇకముందు ఏలాంటి తప్పులు జరగకుండా వ్యవహరించాలని రాజేందర్ రావు స్పష్టం చేశారు.

# ఘనంగా వెలిచాల ప్రజా కార్యాలయ గణేష్ నిమజ్జనం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**వెలిచాల రాజేందర్ రావు..జిల్లా కలెక్టర్, సిపి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**
వెలిచాల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని కొత్తపల్లి చెరువులో మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలాం ఇతర అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని కార్యాలయ సిబ్బంది కొత్తపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో గణపతిని ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. మంగళవారం రోజు వైభవంగా విగ్రహాన్ని నిమజ్జనం చేశామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు నాది కౌన్సిలర్లు, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**
మోతాజ్‌ఖానా పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓ ఎంసిహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం హాజరు పట్టికను పరిశీలించడంతో పాటు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల రోగుల రికార్డులను తనిఖీ చేశారు. వారికి అందజేస్తున్న ప్రభుత్వ ఉచిత మందుల వినియోగం పై రోగులను ప్రోత్సహించాలని సూచించారు. ఫార్మసీ స్టోర్లలో మందుల నిల్వలను పరిశీలించిన ఆయన, ప్రస్తుత సీజనల్ వ్యాధుల నివారణకు తగిన విధంగా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.తరువాత సమీక్షా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వెంకటరమణ, ప్రతి ఇంటింటికీ ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరపీడితులను గుర్తించి సమయానికి చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గృహాల వద్ద లార్వా నివారణ చర్యలపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రైడే' కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిచాల జగపతిరావు సరళాదేవి, జ్ఞాపకార్థం వెలిచాల రాజేందర్ రావు అన్నదానం..

**వేలాదిగా తరలివచ్చిన భక్త జనం విద్యార్థులు**

**గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రరావు..**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ లోని రామ్ నగర్ లోనీ సిద్ధార్థ స్కూల్ సమీపంలో వినాయక మండపం వద్ద మంగళవారం మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు సరళ దేవి జ్ఞాపకార్థం వారి తనయుడు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు రేఖ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు చిన్నారులు, విద్యార్థులు, వేలాదిమంది తరలివచ్చి అన్నదానంలో పాల్గొన్నారు. వెలిచాల రాజేందర్ రావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు చిన్నారులు భక్తులు మహిళలకు స్వయంగా రాజేందర్ రావు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గణనాథునికి రాజేంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు జగపతిరావు సరళ దేవి జ్ఞాపకార్థం మంగళవారం రాంనగర్ వినాయక మండపం వద్ద వేలాది మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు మహిళలు భక్తజనం వేలాదిగా తరలివచ్చారని తెలిపారు. ఛాలెంజ్ యూత్ సభ్యులు అద్భుతంగా గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారని చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తులందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారని రాజేంద్రరావు తెలిపారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనం మహోత్సవ కార్యక్రమాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్ ఛాలెంజ్ యూత్ ప్రతినిధులు, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**పలుచోట్ల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాజేందర్ రావు..**
కరీంనగర్లో పలుచోట్ల గణనాథుల మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. చింతకుంట రాజీవ్ గృహకల్ప సైట్ వన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మారుతి నగర్, తిరుమల నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద గణనాథులకు రాజేంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వెలిచాల రాజేంద్రరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వైఎస్సార్... పేదలకు ఆత్మ బంధువు...

**శత్రువులను కూడా క్షమించగల మానవతావాది...**

**వైఎస్సార్ 16 వ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

**వైఎస్సార్ కు ఘన నివాళి...**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)**
అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారనీ, వారి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 16 వర్ధంతిని పురస్కరించుకొని కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆ మహనీయుడి విగ్రహానికి రాజేందర్ రావ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో దేవుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పేదలకు ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తో పాటు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల మనసును దోచుకున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజేంద్రరావు పిలుపునిచ్చారు. శత్రువులను కూడా క్షమించగల గొప్ప మానవతావాది వైఎస్సార్ అని పేర్కొన్నారు. జల యజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులు కట్టారనీ, రైతులకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరా ఆరోగ్యశ్రీ పథకాలను ఎవ్వరూ ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ అడుగుజాడల్లో నిరంతరం నడవాలని రాజేంద్ర రావు సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సాయం చేసిన గొప్ప నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని రాజేందర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు. మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, ఇతర ముఖ్య నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రాజీవ్ గాంధీ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయిస్తా..**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు చింతకుంట లోని రాజీవ్ గృహకల్ప సైట్ వన్ లో కాలనీ ముఖద్వారం వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం చింతకుంట రాజీవ్ గృహకల్ప సైట్ వన్ లో గణపతి పూజలు నిర్వహించేందుకు రాజేంద్ర రావు వచ్చారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప ముఖద్వారం వద్ద ఉన్న పాత రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో నిలువెత్తు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని ఆ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని రాజేంద్రరావు హామీ ఇచ్చారు. రాజీవ్ గృహకల్ప కమాన్ ను ఆధునీకరిస్తామని రంగులు వేయించి లైట్లు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు రాజేంద్రరావును అభినందించారు. రాజీవ్ విగ్రహంతో పాటు కమాన్ ను ఆధునీకరిస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక ప్రజలు రాజేంద్రరావుకు అభినందనలు తెలిపారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

**- కిచెన్ షెడ్ నిర్మించాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 02( ప్రజా జ్యోతి**
విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్కూల్ లో 25 మంది విద్యార్థులు ఉండగా, మరో విద్యా వాలంటీర్ ను నియమిచాలని ఆదేశించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా గోంగూర పచ్చడి మాత్రమే పెట్టడం కలెక్టర్ గమనించారు.గ్రామంలో పలు కాలనీలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, చెత్తాచెదారం ఉండడాన్ని గమనించారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, పరిశుభ్రంగాస ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. స్కూల్ ఆవరణలో కిచెన్ షెడ్ ను నిర్మించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలు అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం తనిఖీ చేశారు.డిజిటల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య బెంచీల సంఖ్య తరగతి గదుల వివరాలు పలు అంశాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిఫామ్ లు విద్యార్థులకు పంపిణీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని, గ్రీన్ బోర్డులు తరగతి గదుల్లో ఏర్పాటు చేయించాలని, ఆహార పదార్థాలు గ్యాస్ స్టౌ పైనే సిద్ధం చేయాలని సూచించారు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 02 (ప్రజాజ్యోతి)**
భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, సెప్టెంబర్02 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ... నిమజ్జనానికి అవసరమైన జేసీబీలు, క్రేన్లు, ట్రాక్టర్ లు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, శానిటరీ ఇంచార్జి సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డి.ఎం.అండ్ హెచ్.ఓ. రజిత**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి లోపల మరియు పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రజిత సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో జరుగుతున్న డ్రై డే కార్యక్రమాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ జ్వర సర్వే సక్రమంగా జరుగుతున్నదో లేదో పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజలను కలిసిన ఆమె, పరిసరాల పరిశుభ్రత పాటించడం, నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, దోమల వ్యాప్తి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏంజలీనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఖనిలో ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం

**గోదావరిఖని , సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)**




ఫోటోగ్రాఫరస్,వీడియో గ్రాఫర్స్ తలపెట్టిన ఒకరోజు బంద్ విజయవంతం అయింది. మంగళవారం గోదావరిఖని ఫోటో,స్టూడియో గ్రాఫర్స్ స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ పెరిగిన ముడి సరుకుల ధరలు,ఫోటో స్టూడియోల నిర్వహణ భారం అయిందని,మంగళవారం నుంచి నూతన రేట్లు అమలు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోలు,కలర్ ల్యాబ్ లు,ఫోటోగ్రఫీ అనుబంధ రంగాల సంస్థలు బంద్ లో పాల్గొన్నాయని అన్నారు.పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుకు సహకరించిన అసోసియేషన్ నాయకులు,కలర్ ల్యాబ్ ల యజమానులు, ఫోటో స్టూడియోల నిర్వహకులు,ఫోటోగ్రఫీ అనుబంధ రంగ సంస్థలు,ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలిపారు.వినియోగదారులు రేట్ల పెంపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విగ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి, చిన్న కల్వల శ్రీ ఎల్లమ్మ దేవాలయం, చిన్న కల్వల ఉప్పరపల్లి నీరుకుళ్ళ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ సందర్శించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సతోషాలతో సుభిక్షంగా ఉండాలని విగ్నేశ్వరుని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్, డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్ జానీ , మాజీ సర్పంచ్లు సత్యనారాయణ రావు, విజేందర్, రమేష్, ఉప సర్పంచ్లు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోటగిరి రమేష్ మూల సత్యం, కాంగ్రెస్ నాయకులు గట్టేపల్లి సత్యం, దాసరి సతీష్, రవీందర్, అజయ్, అంజయ్య, అనిల్, సతీష్, ఆకుల స్వామి, తిరుపతి, ప్రదీప్, మూల సత్యం, గ్రామ ప్రముఖులు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా గంట దేవా గౌడ్

**ఉపాధ్యక్షుడిగా చింతకింది కిషన్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గౌడ సామాజిక వర్గం నూతన అధ్యక్షుడిగా గంట దేవా గౌడ్, ఉపాధ్యక్షుడిగా చింతకింది కిషన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం స్థానిక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. అనంతరం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గంట కార్తీక్ గౌడ్, గంట అంజా గౌడ్, పందిళ్ల పరశురామ్ గౌడ్, గంట సతీష్ గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, గంట బాలకృష్ణ గౌడ్, అంజనేయులు గౌడ్, బుచ్చిలింగ్ సంతోష్ గౌడ్, నల్లమందు బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి**

**విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

గంభీరావుపేట, సెప్టెంబర్ - 02 (ప్రజాజ్యోతి)
విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు. 7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

**15 రోజుల్లో మళ్లీ వస్తా.**



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఖనిలో ఘనంగా వైఎస్ ఆర్ వర్ధంతి



గోదావరిఖని, సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి)
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదరబోయిన రవికుమార్ హాజరై వై ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 2003 సంవత్సరంలో సుమారు 1400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి నేరుగా ప్రజలకు చేరువై క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారని,అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు అందించారని,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్,మహిళలకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారని,వైయస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు ఇప్పటికే ప్రజల సద్వినియోగం చేసుకుంటున్నారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ యు ఐ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వివేకనంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)





సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ జన్మదినం సందర్భంగా మంగళవారం వివేకానంద పాఠశాలలో అధ్యాపక బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దినదినం పాఠశాల అభివృద్ధి పెంపొందాలని అధ్యాపక బృందం ఆకాంక్షించారు

## బాల్యమిత్ర ఫౌండేషన్ సహాయహస్తం

**నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక, నిత్యావసర సహాయం**

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బాల్యమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద ముస్లిం కుటుంబానికి సహాయం అందించారు. ఇటీవల షేక్ గూడు కుటుంబంలో తండ్రి, కొడుకులు మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో కూరుకుపోయింది. ఈ నేపథ్యంలో బాల్యమిత్ర ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి రూ.10 వేల విలువ చేసే వంట సామాగ్రి, రూ.5 వేల నగదు సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, గుండారపు వేణు రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హైమద్, పల్లెరాజు, బాలకిషన్ గౌడ్, పాముల కుమార్, రేస్ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, దుంపటి శ్రీనివాస్, గుడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలి

**పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలి**

**బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)
బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హోదాలో మొదటిసారిగా సెప్టెంబర్ 3వ తేదీ బుధవారం రోజున కరీంనగర్ జిల్లాకు విచ్చేస్తున్న రామచందర్ రావు పర్యటనను విజయవంతం చేయాలని, అనంతరం జరిగే కరీంనగర్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ప్రవీణ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటనను, ప్రోగ్రామ్ లను విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ముఖ్యంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి, బూత్ అధ్యక్షులు, కార్యదర్శి , సోషల్ మీడియా ఇన్చార్జి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బుధవారం రోజున ఉదయం 10 గంటలకు గుండ్లపల్లి స్టేజి వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో పాటు తిమ్మాపూర్, గన్నేరువరం మండల పార్టీ నేతలు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఘన స్వాగతం పలుకుతారని,10:30 గంటలకు అలుగునూర్ చౌరస్తా వద్ద హుజురాబాద్ , కరీంనగర్ పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులకు ఘన స్వాగతం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం అలుగునూరు నుండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల కొండ సత్యలక్ష్మి వరకు ర్యాలీ గా రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తరలివచ్చి , పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు.

## పోతురెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి
ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతురెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక పర్యటన చేపట్టారు. గ్రామ వీధులను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రతపై గ్రామపంచాయతీ కార్యదర్శికి సూచనలు చేస్తూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తరువాత ప్రాథమిక పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ని పరిశీలించారు. విద్యార్థులను తమ కుటుంబ సభ్యుల్లా భావించి ఉత్తమ విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో క్లాస్‌రూములు, వంటగది పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజనం కోసం ఇంకా కట్టెల పొయ్యి వాడుతున్న విషయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంటగ్యాస్ వినియోగం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వంటగది, తరగతి గదుల్లో



అపరిశుభ్రత కనిపించడంతో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు హెచ్చరించారు. దీంతో తనను క్షమించమని, పరిస్థితిని త్వరలో సరిచేస్తానని ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్‌ను వేడుకున్నాడు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు క్లాస్ తీసుకున్న కలెక్టర్, వారికి పాఠ్యాంశాలపై అనుమానాలు తీర్చారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటనలతో అధికారుల్లో భయం నెలకొంది. ఎప్పుడు ఎక్కడ తనిఖీ జరుగుతుందో తెలియక ఉద్యోగులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ తనిఖీలతో పలు గ్రామాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**

**గంభీరావుపేట, సెప్టెంబర్ - 02( ప్రజా జ్యోతి)**
గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది.వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేశారు ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు. పశువుల యజమానులకు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా



నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ ను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**
ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ 2003లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు నెలల పాటు పాదయాత్ర చేసి 2004, 2009 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించి ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు. ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో రైతులకు ఉచిత విద్యుత్ , దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు ఆరోగ్య బీమా , ఉచిత పబ్లిక్ అంబులెన్స్ సేవ, గ్రామీణ మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు, గ్రామీణ పేదలకు గృహనిర్మాణం, సబ్సిడీ బియ్యం, నిరుపేదలకు కళాశాల ఫీజుల తిరిగి చెల్లింపు, మైనారిటీలకు రిజర్వేషన్లు వంటి పథకాలను అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ప్రబలంగా ఉన్న హింసాత్మక తీవ్రవాద వామపక్ష నక్సలైట్ ఉద్యమం కూడా ఆయన పదవీకాలంలో బలహీనపర్చారని అన్నారు. అంతేగాకుండా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా వ్యవసాయ భూమికి సాగునీరు అందించడానికి జల యజ్ఞం ప్రాజెక్టులను ప్రారంభించారని అన్నారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు పెద్దపేట వేసి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాజకీయల్లోకి వచ్చారని, శ్రీధర్ బాబును ప్రోత్సహించి రెండు సార్లు మంత్రిగా చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, టీజీఈఆర్సీ సలహాదారు శశి భూషణ్ కాచే, ఐఎన్టీయూసి జాతీయ ఉపాధ్యక్షుడు పేరవేన లింగయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, యూత్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్ సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సది, నాయకులు ఎరుకల ప్రవీణ్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, దొరగొర్ల శ్రీనివాస్, రాం రాజశేఖర్, నాగుల రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లిమక్త గౌడ సంఘం కౌండిన్య సేవా యూత్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**కొనరావుపేట: సెప్టెంబర్.2(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కౌండిన్య సేవా యూత్ వినాయక మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కుకున్నారు ఇందులో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే కనగర్తి గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ దొస్తానా యూత్ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుల మండపం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు



## గణనాధుని దర్శించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలక సతీష్

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)**



గణనాధుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషంగా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్ అన్నారు సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర అలాగే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గణనాధుని అనుగ్రహం ఎల్లవేళలా ప్రజలందరి పైన ఉండాలని వేడుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ అన్నమనేని కొండలరావు తిరుపతిరావు గుడుగుల సతీష్ కల్లేపెల్లి శంకర్ గాలిపెల్లి రాజమల్లు కల్లేపెల్లి రమేష్ మల్లయ్య దుర్గయ్య చంద్రయ్య పృథ్వీరాజ్ సాయి అజయ్ రవి తిరుపతి తోపాటు కాలనీ ప్రజలు యువత పలువురు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో..



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి**
కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ పంపిన నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యతిరేక నినాదాలు చేశారు. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ధర్నా విరమించాలని కోరగా, నాయకులు వెనక్కి తగ్గకపోవడంతో మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**జమ్మికుంట, సెప్టెంబర్02 ( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు హాస్టల్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.. కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే భోజన సదుపాయాలు, వంట చేసే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు...ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బిజెపినేత దుగ్యాల జన్మదిన వేడుకలు

## -దేవునిపల్లిలో ప్రత్యేక పూజలు



**పెద్దపల్లిజిల్లాప్రతినిధి సెప్టెంబర్02(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీలక్ష్మీనంబులాద్రి నారసింహస్వామి దేవాలయంలో అర్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రం సస్యశ్యామలం కావాలని రైతులు, విద్యార్థులకోసం బాసర నుండి శ్రీశైలం వరకు తెలంగాణ సస్యశ్యామల యాత్ర చేప్ట్ విద్యార్థి నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థి, యువ నాయకునిగా అనేకమంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన నేతగా నిలిచారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షునిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, వొల్లె తిరుపతి యాదవ్, పడాల శ్రీధర్, ముంజ రాజేంద్రప్రసాద్, చిలుక తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 6న ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

## డి.వై.ఎస్. ఓ. సురేష్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ - 02:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రస్థాయి సేల్ సర్వీసెస్ టీం రూపకల్పనలో భాగంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ (పురుషులకు మాత్రమే), యోగ, క్యారం ఫుట్ బాల్ , హాకీ, కబడ్డీ లాన్ టెన్నిస్ , పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ (పురుషులకు మాత్రమే) యోగ కోకో క్రీడా పోటిలు స్త్రీ, పురుషులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 9,10 తేదీలలో హైదరాబాద్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ట్రావెలింగ్ అలవెన్స్, డి ఎ ఇవ్వబడదని, ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించబడునని, పూర్తి వివరాల కొరకు 9989090097 నెంబర్ నందు సంప్రదించాలని ఏ. సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ మహిళల ప్రత్యేక శ్రద్ధ
- నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి
- మొక్కల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్- 02:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర, ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు ఫెర్టిలైజర్ షాప్ ముందు మంగళవారం రోజున బారులు తీరారు లారీలో యూరియా బస్తాలు రావడంతో పట్టాదారు పాస్ పుస్తకాలతో పొద్దంతా నిరీక్షించారు గతంలో ఎప్పుడు యూరియా కొరత రాలేదని ఈ సమయంలో పంటలకు యూరియా లేకపోతే సక్రమంగా పంటలు రావని రైతులు వాపోయారు వెంటనే ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు

# గణపతుల వద్ద ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మొట్లపల్లి చిన్న రాతుపల్లి పెద్ద రాతుపల్లి పందిళ్ళ పెగడపల్లి తదితర గ్రామాల్లో గల గణపతుల వద్ద మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జన వేన సదయ్య మాజీ ఎంపీటీసీలు సంఘని నారాయణ బోలమల్ల కౌసల్య మాజీ సర్పంచులు రావిశెట్టి సారయ్య మాదాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మల్కపేట రిజర్వాయర్ నింపాలి

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా



**కోనరావుపేట: సెప్టెంబర్.2(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపాలని మండల బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేసి ఒక టీఎంసీ నీళ్లు నింపామన్నారు. మిగతా రెండు టీఎంసీల నీరుని నింపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఉప సర్పంచ్ జిన్న అనిల్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా సిద్రవేణి చందు జిన్నా బాబు ఎనగంటి కిషన్ ఎనుగంటి ఆనందం రత్నాకర్, రమణారెడ్డి,ప్రశాంత్,గోపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ కమిటీ పలువురికి సన్మానం



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 2

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉష అన్న పల్లె గ్రామంలో గల యాదవ నగర్ లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి మండపం వద్ద గణేష్ అభివృద్ధికి కృషి చేస్తున్న పురోహితుడు నెట్టూరి అంబర్ శర్మ జునుమాల దుద్దేలా ఓదెలు ముస్కే రవి పెంట రాజమల్లు బాలే శివప్రసాద్ లను శాలువాలతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ముస్కేశర్ల రవి ఉపాధ్యక్షులు రుణమాల రాజకుమార్ గొడుగు సంపత్ ప్రధాన కార్యదర్శి చిన్న రాజ్ కుమార్ కోశాధికారి కొమ్ము రజినీకాంత్ సహాయ కార్యదర్శి ముస్కే అశోక్ చీరలంచ తిరుపతి ముష్క శ్రీకాంత్ గౌరవ సలహాదారుడు మేడి శంకర్ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టారు

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అభిమానుల రక్తదానం



పెద్దపల్లి జిల్లాప్రతినిధి సెప్టెంబర్02, (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పెద్దపల్లి బ్లడ్ బ్యాంకులో మంగళవారం 20మంది అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులు మాట్లాడుతూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో తెలుగు ప్రజలకు మరింత సేవలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కేకుకోసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసూరి హరిక్రిష్ణ, కనుకుంట్ల శివ, పెర్క నీరజ్, తమ్మిశెట్టి మనోజ్, మాటూరి అజయ్, పులిపాక రాజు, జంగా కుమార్, సానవేని రవీందర్, వీర్రాజు కవంపల్లి, భూమేష్ శిరసాయి, కాంపల్లి వినయ్, కాంపల్లి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 2:

గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి సందర్శించా రు. ఈ సందర్భంగా డీసీపీ వినాయక విగ్రహాలను దర్శించుకుని అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ.... నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించా రు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డీసీపీని సన్మానించారు.

## అమర్చంద్ కల్యాణ మండపంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అలింకో శిబిరం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 2:

పెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కల్యాణ మండపంలో అలింకో శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు (%జబొచీ%) హాజరై, అర్హులైన వారికి అంచనాలు (అసెస్మెంట్) పూర్తయ్యాయి. శిబిరం రేపటితో కొనసాగనుంది. అర్హులైన విద్యార్థులు తమ ధృవపత్రాలతో తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు సూచించారు. జిల్లా విద్యాధికారి శ్రీమతి మాధవి మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ప్రత్యేక విద్యార్థి వీలైనంత త్వరగా అవసరమైన ధృవపత్రాలను సమర్పించి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఒ కవిత, అలింకో వైద్యులు, వివిధ వైద్య శాఖల నుంచి వచ్చిన వైద్యులు, ఐఈఆర్పీలు, ప్రత్యేక అవసరాలు కల విద్యార్థులు (%జబొచీ%) తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెమీ కండక్టర్ శిక్షణ కొరకు ఆసక్తి గల గిరిజన యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -02:

సెమీ కండక్టర్ శిక్షణ కొరకు ఆసక్తి గల గిరిజన యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు నుండి గిరిజన పరిశోధన సమాచారం, విద్యా కమ్యూనికేషన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ %డ% క్యారెక్టర్లేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఎంఎస్సి ఇంజనీరింగ్ చదివిన వారు అర్హులని అన్నారు. ఆసక్తి గల గిరిజన యువతి యువకులు శిక్షణ కార్యక్రమం కొరకు ఆన్ లైన్ వెబ్ పేజీ www.cense.iisc.ac.in నందు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టాస్క్ సెంటర్లో ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 4 వరకు పొడిగింపు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 2 :

పెద్దపల్లి జిల్లాలో నిర్వహిస్తున్న టాస్క్ సెంటర్లో ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 4 వరకు తొలగించినట్లు టాస్క్ రీజనల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జావా వెబ్ డెవలప్మెంట్, పైథాన్, సీ, సీ++, హెచ్టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌసల్య సూచించారు. టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 4లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

## మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



తంగళ్ళపల్లి సెప్టెంబర్ 2: (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని వినాయక మండపం వద్ద మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల ఎస్సై ఉపేంద్ర చారి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరిని యూత్ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అతిథులు అన్నదానంలో పాల్గొ న్నారు.గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా యువకులకు గ్రామస్తులకు సూచించారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## బలవీర హనుమానుకు సీనియర్ సివిల్ జడ్జి భవాని ప్రత్యేక పూజలు



మంథని, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):

మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట లోని మహిమాన్విత బలవీర హనుమాన్ కు మంథని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి భవాని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతి పురాతనమైన బలవీర హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి, పూజలు నిర్వహించిన జడ్జి ను మంథని 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ లు సన్మానించారు.

# భూ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-02:** భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్దం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

**- బడుగు ,బలహీన వర్గాల కోసం పాదయాత్ర చేసిన నాయకుడు వైయస్సార్**

**- మరణం లేని మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 2: (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ఆనాటి చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతులను, బడుగు బలహీన వర్గాలను దగ్గరగా చూసి చలించి, వారి మేలు కోసం పాదయాత్ర చేపట్టి, స్వయంగా వారి బాధలు విని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పాదయాత్రలో చేసిన ప్రతి హామీని అమలు చేయాలని సంకల్పించి, దేశంలోనే తొలిసారి రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత డాక్టర్ వై.ఎస్.ఆర్‌దే అన్నారు. వైద్యం కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రతి గ్రామంలో ఆరోగ్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో 108 అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఘనత ఆయనదే అని కొనియాడారు. అలాగే పేద విద్యార్థులు ఉన్నత విద్య సాధించాలని కలలుగనే స్థితిలో ఉండగా, వారిని పెద్ద చదువులు చదవాలన్న ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఈ రోజు



హైదరాబాద్ ఐటి రంగం అభివృద్ధి చెందడానికి కూడా ఆయనే కారణమన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి, వారు స్వయం సమృద్ధిగా నిలబడేలా చేసిన మహానుభావుడు వై.ఎస్.ఆర్ అని జలగం ప్రవీణ్ పేర్కొన్నారు. భౌతికంగా మన మధ్య లేకున్నా, ఆయన ప్రవేశపెట్టిన ప్రతి పథకం రూపంలో ఇప్పటికీ ప్రతి తెలుగు వాడి గుండెల్లో సజీవంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునిగేలా రాజు, మచ్చ శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వర్ రావు, లింగం రాణి, సుద్దాల కరుణాకర్, చెన్నమనేని ప్రశాంత్, నాలువల జెలెంధర్, సుద్దాల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పితామహుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి

**ఇల్లందకుంట,సెప్టెంబర్02 ( ప్రజాజ్యోతి ):** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇల్లందకుంట కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. 1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు.. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గూడపు సారంగపాణి, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల



రామకృష్ణ, వంగ రామకృష్ణ, పెద్ది శివకుమార్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, మూడెత్తుల మల్లేష్, మోతే మహేందర్, మీసా రాజయ్య, మరి వీరారెడ్డి మేడద తిరుపతిరెడ్డి, మూరెడ్ల రమేష్, గడ్డి శ్రీనివాస్ , ఆరే రమేష్ రెడ్డి, బోగం పృథ్వీరాజ్, మంకు ఐలయ్య, జక్కు కుమారస్వామి, మారేపల్లి వేణు, మారెపల్లి వంశీ, మురారి రాజు, తాడెం దిలీప్, పైడిపల్లి దేవేందర్, గాండ్ల వెంకటేశ్వర్లు, జలంధర్ రెడ్డి భోగం చిరంజీవి, గొట్టే రాజశేఖర్, గూడపు ఓదెలు, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# గణపతి నిమర్జనం ఉత్సవ కమిటీ ఎన్నిక

**హుజురాబాద్, సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి :**



గణపతి నిమర్జనం ఉత్సవ సమితి కార్య నిర్వహణ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణపతి నిమజ్జన కమిటీ అధ్యక్షులుగా బుర్ర నటరాజ్, గౌరవాధ్యక్షులుగా గంద శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కేడి రాజు, మొలుగు పూర్ణచందర్, నల్లగోని రాకేష్, ప్రధాన కార్యదర్శిగా కోరపల్లి సురేష్, కోశాధికారిగా వంగల రాహుల్, సహాయ కార్యదర్శులుగా కొమురవెల్లి సంతోష్, సదానందం, ఆయిత సందీప్, కొండ్ర మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుర్ర నటరాజ్ మాట్లాడుతూ... ప్రతి ఏడాది పురపాలక సంఘం ఆధ్వర్యంలో గణపతి నిమర్జన ఉత్సవ సమితి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పురపాలక సంఘం, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో అనుసంధానంగా ఉండి ఉత్సవ సమితి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో నిమజ్జన ఆహ్వాన వేదిక ఏర్పాటు చేసి అధికారులను, ప్రజా ప్రతినిధులు, మండప నిర్వాహకులను సన్మానించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మానేరు బ్రిడ్జిపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**- కెసిఆర్‌ను కేటీఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండంలా మారుతుంది**

**- కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు**

**- మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య**

**- బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న**



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 2: (ప్రజా జ్యోతి)** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర అని ఆరోపిస్తూ తంగళ్ళపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు మానేరు బ్రిడ్జిపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన అపర భగీరథుడు, మహానేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీబీఐ ఎంక్వయిరీ పెట్టడం దుర్మార్గమైన ఆలోచన. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రిపై విచారణ పెట్టడం కాంగ్రెస్ మాయాజాలం మాత్రమే. ఇది పీసీ ఘోష్ నివేదిక కాదు, పిసిసి నివేదిక అని అన్నారు. గత 60%-%70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే తెలంగాణ సస్యశ్యామలమైందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడానికే ప్రయత్నిస్తోందని విమర్శించారు .బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల ఎకరాలకు నీరందించే అతి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు. ఇలాంటి ప్రాజెక్టు దేశంలోనే కాదు ప్రపంచంలో లేదు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. కేసీఆర్, కేటీఆర్‌ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండంగా మారుతుంది అని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బండి దేవదాస్, కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ పడిగేల మానస రాజు, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్లా మధు, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, కొడం సంధ్యారాణి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, మీరలా భాస్కర్ యాదవ్, సురభి నవీన్ రావు, అనిల్ రెడ్డి, అమర్ రావు, జక్కుల నాగరాజు యాదవ్, జవహర్ రెడ్డి, బండి దేవేందర్, రామ్ రెడ్డి, మోతే మహేష్, కృష్ణ రెడ్డి, కురుమ రాజు, కర్నె బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో నిత్య అన్నదానం



**హుజరాబాద్, సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి :** పట్టణంలోని మహాత్మా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని సన్నిధిలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హుజరాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యూత్ సభ్యులు సమిష్టిగా కృషిచేసి ప్రశాంతంగా ఉత్సవాల నిర్వహించాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని యూత్ సభ్యులకు సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, నరేష్, మహాత్మ యూత్ సభ్యులు వీడపు అనురాగ్, శివ సాయి, అనుదీప్, రవిచంద్ర, ప్రీతం, సాయి కృష్ణ, హర్షవర్ధన్, సాయి తేజ, పవన్, నిషిత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు వంగ చంద్రారెడ్డిరెడ్డి నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి చీటి లక్ష్మణరావు, అందె సుభాష్, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి, దేవారెడ్డి, వంగ శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీ షర్టుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):** నారాయణపూర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు 105 టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విన్రో క్రాప్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు, సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలతో కూడిన విద్య అందించడంలో నారాయణపూర్ పాఠశాల ముందంజలో ఉందని, ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించి దేశానికి గర్వకారణమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకునూరు చంద్రశేఖర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం. మనోహరచారి, సేవా సంస్థ అధ్యక్షులు మోతే దేవి రెడ్డి, సుదర్శన్ బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంపై కుట్రలు మానుకోవాలి

**- దండుగ అన్న వ్యవసాయాన్ని పండగల మార్చింది కేసీఆర్**

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**



**హుజురాబాద్, సెప్టెంబర్ 02, ప్రజా జ్యోతి :** ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు మానుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలేశ్వరం ప్రాజెక్టు పై కట్టు కథలను సృష్టించి ఘోష్ కమిషన్ల పేరుతో కెసిఆర్ ఆనవాలు లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసిన తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి కేసీఆర్ ను దూరం చేయలేరని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. తెలంగాణలో వ్యవసాయం దండగ అన్న పదాన్ని మార్చి పండగల మార్చిన ఘనత కేసీఆర్ దేనని చెప్పారు. కెసిఆర్ పేరును బదనాం చేసేందుకు ఉన్న శ్రద్ధ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో లేదని ఆయన పేర్కొన్నారు. యూరియా కోసం రైతులు పడికాపులు కాయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాతోపాటు రైతు భరోసా, బోనస్ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం హుజురాబాద్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అవినీతి బహిర్గతమైంది

**కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అవినీతి బయటపడిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి ల అవినీతిని జస్టిస్ గోష్ కమిషన్ స్పష్టంగా రుజువు చేసిందని తెలిపారు. ఇప్పటికైనా నిజాలు ఒప్పుకుని ప్రజల మధ్యకు రావాలని పిలుపునిచ్చారు.ఈ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డిపేటలో ధర్నా చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. సాక్షాత్తు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కూడా ఈ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ కృష్ణహరి, మాజీ సర్పంచ్ అందే సుభాష్ చేసిన ఆరోపణలు అసత్యమని ఖండించారు. బీఆర్ఎస్ అవినీతి కారణంగా సామాన్య నాయకులు, ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు.హరీష్ రావు, కేటీఆర్, కవితలకు కోట్లాది రూపాయలు



ఎక్కడి నుంచి వచ్చాయో బహిరంగంగా చెప్పాలని నర్సయ్య ప్రశ్నించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్కే సాబేరాబేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్, సూడిద రాజేందర్, తిరుపతిరెడ్డి, గొల్లపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు గంట బుచ్చగౌడ్, బండారి బాల్ రెడ్డి, చిరం నాగరాజు, పడగల రవీందర్, కదిరి శ్రీనివాస్, ముక్కా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు ఓటర్ లిస్ట్‌ను అంటించి ప్రచురించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు, అంతర్పుల గోపాల్, మాజీ వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్ గౌడ్, షేక్ నవాబ్, సోషల్ మీడియా కన్వీనర్ ఇలియాస్ బాబా, పుల్లయ్యగారి తిరుపతి, దీటి బాలయ్య, మిరియాలకార్ చందు, దేవరాజు, స్వామి గౌడ్, బలరాం, సల్వాల రాజు తదితరులు హాజరై జాబితాను పరిశీలించారు.